



TGTEL/26/A2635

వాస్తవాలు పలుకు DD9 వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 19 | 30-05-2026 శనివారం | పేజీలు: 06 | వెల: 3/-

## ఎరువుల కోసం అన్నదాతల ఆందోళన




# తెలంగాణ ప్రభుత్వోద్యోగులకు
# గుడ్ న్యూస్

పెండింగ్ బకాయిల్లో
రూ.2,000 కోట్లు విడుదల
రిటైర్డ్ సిబ్బందికి వంద శాతం ఊరట
ఆర్థిక ఇబ్బందులను
తీరుస్తూ సర్కార్ కీలక నిర్ణయం
ఉద్యోగ జేఏసీ నాయకులకు
వెల్లడించిన యాక్షన్ ప్లాన్
తొలి విడత బకాయిలుగా
రూ.2 వేల కోట్లు చెల్లింపు
నిధుల విడుదలకు సంబంధించిన
అధికారిక జీవో జారీ
రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలు
ఒకేసారి వంద శాతం క్లియర్
మిగిలిన రూ.4,000 కోట్ల బకాయిలను
కూడా నిర్ణీత గడువులోపే
సంతోషంలో మునిగితేలుతున్న
ఉద్యోగ సంఘాలు



డిడి9 వార్త, హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ సిబ్బందికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరికొత్త తీపి కబురు అందించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రూ.2,000 కోట్ల భారీ నిధులను విడుదల చేసింది. కేవలం మాటలకే పరిమితం కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి తాము ఎంతగా కట్టుబడి ఉన్నామో ఈ నిర్ణయంతో కూటమి ప్రభుత్వం చేతల్లో నిరూపించుకుంది. గతంలో ఉద్యోగ జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ) ప్రతినిధులతో సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఉద్యోగుల సుదీర్ఘకాల బకాయిలను కేవలం వంద రోజుల వ్యవధిలోనే రూ.6,000 కోట్లు విడుదల చేసి చెల్లిస్తామని స్పష్టమైన నమ్మకాన్ని ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో భాగంగానే, తెలంగాణ ప్రభుత్వం అత్యంత వేగంగా అడుగులు వేస్తూ తొలి విడత కింద రూ.2,000 కోట్లను మంజూరు చేసింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి ఇచ్చిన ఆదేశాల మేరకు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈరోజు (శుక్రవారం) నిధులను విడుదల చేస్తూ మిగతా 2లో..

# కేరళ సర్కార్ సంచలన నిర్ణయం

విద్యార్థినులకు ప్రతి నెలా 3 రోజులు పీరియడ్స్ సెలవులు
అసెంబ్లీలో గవర్నర్ కీలక ప్రకటన
దేశంలోనే సరికొత్త విప్లవాత్మక నిర్ణయం అమలు
అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళా కార్మికులకూ వర్తింపు
పూర్తి జీతంతో కూడిన 6 నెలల ప్రసూతి సెలవుల మంజూరు
రాష్ట్ర యథార్థ ఆర్థిక స్థితిగతులు త్వరలో ప్రజల ముందుకు
త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేయనున్న వీడీ సతీశన్ ప్రభుత్వం
ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తక్కువ ప్రాతినిధ్యం ఉన్న శాఖల్లో నియామకాలు
భూ చట్టాల్లో మార్పులు తెస్తామని సీఎం హామీ

డిడి9 వార్త, విజయవాడ

భారతదేశ విద్యా, సామాజిక రంగాల్లో ఎప్పుడూ ముందుండే కేరళ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత, వారి ఆరోగ్యం దిశగా మరో అంతర్జాతీయ స్థాయి నిర్ణయాన్ని తీసుకుంది. కేరళలో కొత్తగా ఏర్పడిన 16వ అసెంబ్లీ మొదటి సమావేశాల సందర్భంగా ఆ రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు సంచలన మిగతా 2లో..



# సీబీఎస్ఈ స్కామ్‌పై ప్రధాని మోదీ మౌనం వీడాలి

కేంద్రం పై విరుచుకు పడ్డ రాహుల్ గాంధీ
ఒకే కంపెనీ కోసం నిబంధనలు మార్చారని ఆరోపణ
విద్యార్థుల భవిష్యత్తును లెక్క చేయట్లేదని విమర్శ
ప్రధానికి తన ప్రభుత్వ మనుగడే ముఖ్యమని ఆగ్రహం
అత్యంత కీలక నిబంధనకు పాతరేశారని ఆరోపణలు
సీఎంఎంఐ సర్టిఫికేషన్
స్థాయిని లెవెల్ 3కి కుదించిన అధికారులు
తప్పులు జరిగితే విధించే పెనాల్టీల రద్దు
టీసీఎస్ ఉన్నా నిబంధనలు మార్చి కోఎంప్ట్‌కే పట్టం
కనిపించని పేజీలు, మొరాయిస్తున్న పోర్టల్
ఉపాధ్యాయులు హెచ్చరించినా
తొందరపాటుతో ముందుకెళ్లిన బోర్డు
న్యాయ విచారణ జరిపించాలని
పట్టుబడుతున్న రాహుల్ గాంధీ



హైదరాబాద్, (డిడి9 వార్త):
భారతదేశ వ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్న సీబీఎస్ఈ 12వ తరగతి బోర్డు పరీక్షల ఫలితాల అవకతవకలపై కేంద్ర ప్రభుత్వంపై విపక్షాలు దాడిని మరింత ఉధృతం చేశాయి. ఈ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అనుసరిస్తున్న నిమ్మకు నీరెత్తిన చందనపు వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం తీవ్రంగా తప్పుపట్టారు. దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోతుంటే ప్రధాని మౌనంగా ఉండడం, బాధ్యుడైన కేంద్ర విద్యాశాఖ మంత్రిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత విచారకరమన్నారు. దీనిబట్టి చూస్తే నరేంద్ర మోదీకి దేశ యువత కెరీర్ కంటే, తన కూటమి ప్రభుత్వ మనుగడను కాపాడుకోవడమే అత్యంత మిగతా 2లో..

# ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశంలోనే నెం.1

జాతీయ స్థాయిలో 36 శాతం
వాటాతో సరికొత్త రికార్డు
కీలక వివరాలు
వెల్లడించిన మంత్రి తుమ్మల
కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక
'నేషనల్ ఎడిబిల్ ఆయిల్ మిషన్'
అమలులో దేశంలోనే ప్రథమ స్థానాన్ని
కైవసం చేసుకున్న తెలంగాణ
ఆయిల్ పామ్ సాగులో సింహభాగం
విస్తీర్ణం రాష్ట్రంలోనే నమోదు
తెలంగాణ అన్నదాతల అద్భుతమైన
కృషి, పట్టుదల వల్లే అగ్రస్థానం
రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం లక్ష హెక్టార్లకు పైగా
సాగు భూమిలో విస్తరించిన తోటలు
దాదాపు 80 వేల మంది రైతుల భాగస్వామ్యం
ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు
ప్రతి ఏడాది స్థిరమైన వార్షిక ఆదాయం
రాబోయే ఆర్థిక సంవత్సరంలో అదనంగా
మరో 85 వేల ఎకరాల్లో సాగు విస్తరణ



డిడి9 వార్త, హైదరాబాద్

తెలంగాణ వ్యవసాయ రంగ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం లిఖించబడింది. వరి, పత్తి వంటి సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు అడుగులు వేస్తున్న తెలంగాణ రైతాంగం దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నేషనల్ మిషన్ ఆన్ ఎడిబిల్ ఆయిల్ ఆయిల్ పామ్' పథకం అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానాన్ని సాధించిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గర్వంగా వెల్లడించారు. దేశవ్యాప్తంగా సాగవుతున్న మొత్తం ఆయిల్ పామ్ పంటలో కేవలం తెలంగాణ వాటానే ఏకంగా 36 శాతంగా నమోదు కావడం విశేషమన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ విజయానికి సంబంధించిన పూర్తి అధికారిక గణాంకాలను మీడియాకు వివరించారు. గడిచిన 2021 సంవత్సరం నుండి 2026 మధ్య కాలంలో భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కలిపి మొత్తం 2.73 లక్షల హెక్టార్ల భూమిలో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా.. అందులో కేవలం మన తెలంగాణ రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో 98,112 హెక్టార్లలో తోటల పెంపకం జరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ అసాధారణ విజయానికి ముఖ్య కారణం మన తెలంగాణ రైతుల కఠోర శ్రమ, కొత్త రకం పంటలను స్వీకరించడంలో వారు చూపించిన చొరవ, మరియు ప్రభుత్వం అందించిన ప్రోత్సాహమేనని ఆయన కొనియాడారు. సాంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ వల్ల మిగతా 2లో..

# హైదరాబాద్ పేదల సొంతింటి కల సాకారం

భాగ్యనగరంలో లక్ష అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణం
గృహనిర్మాణ శాఖ కీలక ఉత్తర్వులు
లక్ష ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్
తొలి విడత పైలట్ ప్రాజెక్టు కింద 12 వేలు
గృహ నిర్మాణ శాఖ స్పష్టమైన అనుమతులు
అల్పాదాయ వర్గాల ఫ్లాట్లకు ఉచితంగా ల్యాండ్ షేర్
నిర్మాణ ఖర్చులో రూ.5 లక్షల భారీ సబ్సిడీ
ప్రభుత్వ బడ్జెట్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బోర్డు
సొంత నిధులతోనే ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టుల నిర్వహణ
ప్రభుత్వ భూముల్లో నిర్మాణ స్థలాల గుర్తింపు
భూముల ఎంపిక, టైటిల్ వివాదాల పరిష్కారం
టెండర్ల బాధ్యతలను హౌసింగ్ బోర్డు వీసీకి అప్పగించిన ప్రభుత్వం



డిడి9 వార్త, హైదరాబాద్

సొంతంగా ఒక ఇల్లు నిర్మించుకుని ప్రశాంతంగా నివసించాలనేది ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఉండే అతిపెద్ద జీవితకాల కల. ఈ కలను సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన అడుగులు వేస్తోంది. ఇప్పటికే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేస్తున్న ప్రభుత్వం, తాజాగా రాజధాని హైదరాబాద్ మహానగరంలో నివసించే నిరుపేదల కోసం మరో బృహత్తర నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో మిగతా 2లో..

# దేశాన్ని వణికిస్తున్న వడగాల్పుల బీభత్సం

ఐదు రోజులు కొనసాగితే
30 వేల మంది బలి
షాకింగ్ నిజాలు వెల్లడించిన
క్లైమేట్ సెంటర్ అధ్యయనం
తీవ్రమైన ఎండలు, వడగాలులు
ఒక్కో రోజు దేశవ్యాప్తంగా
సగటున 3,400 అదనపు మరణాలు
అమెరికాలోని ప్రసిద్ధ కాలిఫోర్నియా
బర్కిలీ వర్సిటీ శాస్త్రవేత్తల విశ్లేషణ
ఫ్రాంటియర్స్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్
హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన నివేదిక
దేశంలోని 10 నగరాల
డేటా ఆధారంగా పరిశోధన
ఉత్తరప్రదేశ్, బిహార్ సహా కేవలం
ఐదు రాష్ట్రాల్లోనే భారీగా నమోదు
ఐదు రోజుల్లో యూపీలో 8,100
మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం

డిడి9 వార్త, హైదరాబాద్

భారతదేశాన్ని ప్రస్తుతం అతలాకుతలం చేస్తున్న వాతావరణ మార్పులు, అసాధారణ ఉష్ణోగ్రతలపై ఒక అంతర్జాతీయ పరిశోధనా సంస్థ దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది. దేశవ్యాప్తంగా వడగాలులు తీవ్రరూపం దాల్చిన తరుణంలో, ఎండల తీవ్రత మానవ జీవనానికి ఎంతటి ముప్పుగా మారిందో తాజా అధ్యయనం స్పష్టం చేసింది. దేశంలో తీవ్రమైన వేడి, వడగాలులు నమోదైన ఒక్కో రోజు సగటున సుమారు 3,400 మంది అదనంగా మరణిస్తున్నట్లు ఈ పరిశోధన అంచనా వేసింది. మరింత ఆందోళనకరమైన విషయం ఏంటంటే, ఒకవేళ ఈ వడగాల్పుల తీవ్రత గనుక తగ్గకుండా వరుసగా ఐదు రోజుల పాటు అలాగే కొనసాగితే, ఆ మరణాల సంఖ్య ఏకంగా 30,000 మార్కును దాటే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. పర్యావరణంలో వస్తున్న పెను మార్పులు, భూతాపం పెరగడం వంటి అంశాలు మిగతా 2లో..

# సిద్ధరామయ్య సామాజిక న్యాయానికి నిదర్శనం

డీకే శివకుమార్ భావోద్వేగ పోస్ట్..
త్వరలో సీఎం పీఠంపై స్పష్టత
సిద్ధరామయ్య రాజకీయ ప్రస్థానం
అసాధారణమంటూ ప్రశంసలు
ఐదు దశాబ్దాల సుదీర్ఘ
ప్రజా జీవితంపై కీలక వ్యాఖ్యలు
అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి
సిద్ధరామయ్య కృషి చేశార్న డీకే
గురువారం సీఎం పదవికి
సిద్ధరామయ్య రాజీనామా
దానిని ఆమోదించి ఆపద్ధర్మ
ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరిన గవర్నర్
రాష్ట్రంలో నాయకత్వ మార్పు వేళ కీలక పరిణామం
తమ జిల్లాకు మూడు మంత్రి పదవులు
ఇవ్వాలంటూ ఖర్గేకు కోలార్ నేతల లేఖ
నేడు సాయంత్రం బెంగళూరులో
అత్యంత కీలకమైన సీఎల్పీ సమావేశం
ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలతో
సిద్ధరామయ్య, శివకుమార్ చర్చలు

డిడి9 వార్త, బెంగళూరు

దక్షిణ భారత రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కర్ణాటక రాష్ట్రంలో భారీ రాజకీయ మార్పులకు తెరలేచింది. కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేయడంతో, తదుపరి సీఎం పీఠాన్ని ప్రస్తుత డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అధిరోహించబోతున్నారనే ఊహాగానాలు దేశవ్యాప్తంగా జోరందుకున్నాయి. ఈ కీలక తరుణంలో, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ శుక్రవారం తన మిగతా 2లో..



DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
శనివారం
30-05-2026
హైదరాబాద్

## సిద్ధరామయ్య సామాజిక న్యాయానికి నిదర్శనం

**మొదటిపేజీ తరువాయి**

సామాజిక మాధ్యమ 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పెట్టిన ఒక సుదీర్ఘ భావోద్వేగ పోస్ట్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అందులో ఆయన సిద్ధరామయ్య సుదీర్ఘ రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజాస్వామ్య బద్ధమైన ఆయన అద్భుత నాయకత్వాన్ని ఆకాశానికెత్తారు. సిద్ధరామయ్య నిబద్ధమైన స్వభావానికి, పట్టుదలకు, సమాజంలోని అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం చేకూర్చాలనే అచంచలమైన నిబద్ధతకు ఒక నిదర్శనంగా నిలుస్తారని కొనియాడారు.
భగవంతుడు మనుషులకు నేరుగా వరాలు లేదా శాపాలు ఇవ్వడని, ఆయన కేవలం మనకు కొన్ని అరుదైన అవకాశాలను మాత్రమే కల్పిస్తాడని డీకే శివకుమార్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆ దేవుడు ఇచ్చిన అవకాశాలను మనం సమాజహితం కోసం ఎలా ఉపయోగించుకున్నామనే దానిపైనే మన వ్యక్తిత్వం ఆధారపడి ఉంటుందన్నారు. సిద్ధరామయ్య జీవితం సరిగ్గా ఆ గొప్ప ఆలోచనకు ఒక అద్దం పడుతుందని చెప్పారు. మైసూరు జిల్లాలోని ఒక అత్యంత సాధారణమైన పల్లెటూరు నుంచి లాయర్‌గా, ప్రజా నాయకుడిగా ప్రస్థానం ప్రారంభించి.. దేశంలోనే ఒక పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎదిగి పాలన సాగించిన ఆయన చరిత్ర ఎందరికో ఆదర్శమన్నారు. 5 దశాబ్దాల పాటు ప్రజా కేంద్రంగా సాగిన ఆయన పాలన కర్ణాటక సామాజిక, రాజకీయ నిర్మాణాన్ని పూర్తిగా మార్చివేసిందన్నారు. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య కర్ణాటక ప్రజలకు అందించిన అద్భుతమైన సేవలకు డీకే శివకుమార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన నేతృత్వంలో అమలు చేసిన విప్లవాత్మక ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతాయన్నారు. ఆయన ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తప్పుకుంటున్న ఈ చారిత్రాత్మక తరుణంలో, ఒక తమ్ముడిగా, సహచరుడిగా నా హృదయపూర్వక గౌరవాన్ని తెలియజేస్తున్నానని భావోద్వేగానికి గురయ్యారు. సిద్ధరామయ్య రాజకీయ దూరదృష్టి నుంచి తాను డిప్యూటీ సీఎంగా ఉన్నకాలంలో నిరంతరం ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. 2020వ సంవత్సరంలో సోనియా గాంధీ తనకు కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినప్పటి నుంచి సిద్ధరామయ్య పెద్దన్నలా తనకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.
రాష్ట్ర పురోభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకులంతా విభేదాలు పక్కనపెట్టి సమష్టిగా ముందుకు సాగాలంటూ శివకుమార్ ఒక ఆసక్తికరమైన అంతర్జాతీయ సామెతను గుర్తుచేశారు. 'మనం కేవలం వేగంగా నడవాలనుకుంటే ఒంటరిగా నడిస్తే సరిపోతుంది.. కానీ, మనం చాలా సుదూర ప్రాంతానికి వెళ్లాలనుకుంటే అందరం కలిసికట్టుగా నడవాలి. కర్ణాటక కోట్లాది మంది ప్రజల బంగారు భవిష్యత్తు కోసం ఈ రాజకీయ ప్రయాణాన్ని అందరం కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాను' అని శివకుమార్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను బట్టి కర్ణాటకలో తదుపరి కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరంగా సాగుతుందనే నమ్మకాన్ని ఆయన కల్పించారు.
ఇదిలా ఉండగా, కర్ణాటక రాజకీయ చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన అరుదైన రికార్డు ఉన్న సిద్ధరామయ్య గురువారం సాయంత్రం రాజ్ భవన్‌కు వెళ్లి తన సీఎం పదవికి అధికారికంగా రాజీనామా సమర్పించిన విషయం తెలిసిందే. కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ఆయన రాజీనామాను తక్షణమే ఆమోదించడంతో పాటు ప్రస్తుత మంత్రివర్గాన్ని రద్దు చేశారు. అయితే, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి, నూతన ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించేంత వరకు ఆపద్ధర్మ (కేర్‌టేకర్) ముఖ్యమంత్రిగా పదవిలో కొనసాగాలని సిద్ధరామయ్యను గవర్నర్ కోరారు. ప్రస్తుతం నూతన నేత ఎంపిక కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ ఢిల్లీలోనే ఉండి అధిష్ఠానంతో సంప్రదింపులు జరుపుతున్నారు.

## కేరళ సర్కార్ సంచలన నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి**

విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో వివిధ పాఠశాలలు, కాలేజీలలో చదువుకునే విద్యార్థినులకు ప్రతి నెలా వారి శారీరక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 3 రోజుల పాటు పీరియడ్స్ (రుతుక్రమం) సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన ప్రకటించారు. దీనితో పాటు సమాజంలో ఎలాంటి హక్కులు లేక ఇబ్బంది పడుతున్న అసంఘటిత రంగాలలోని మహిళా కార్మికులకు ప్రసవ సమయంలో అండగా ఉండేందుకు పూర్తి జీతంతో కూడిన 6 నెలల ప్రసూతి (మెటర్నిటీ) సెలవులను చట్టబద్ధంగా అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిర్ణయాలు మహిళా లోకంలో హర్షాతిరేకాలను నింపాయి.
కొత్తగా బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి వీడీ సతీశన్ నేతృత్వంలోని యూడీఎఫ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అసలు ఆర్థిక పరిస్థితిని దాచకుండా పారదర్శకంగా ప్రజల ముందు ఉంచుతుందని గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, ఖజానా ఖాళీ అయిన వైనంపై పూర్తి వివరాలతో కూడిన ఒక ఆర్థిక శ్వేతపత్రాన్ని (వైట్ పేపర్) త్వరలోనే శాసనసభ వేదికగా విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో ఐటీ రంగంతో పాటు ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించేందుకు గాను కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీకి పెద్దపీట వేస్తూ ఒక అంతర్జాతీయ స్థాయి 'మీడియా సిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు గవర్నర్ ప్రకటించారు. కేరళ చలనచిత్ర రంగాన్ని ప్రపంచవ్యాప్తం చేసేందుకు ఇప్పటివరకు తిరువనంతపురానికే పరిమితమైన అంతర్జాతీయ చలన చిత్రోత్సవాన్ని ఇకపై రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలలో కూడా వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు.
రాష్ట్రంలోని అణగారిన వర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గవర్నర్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ (దళిత, గిరిజన) వర్గాలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలను గుర్తించి, ఆయా ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రత్యేక నియామక డ్రైవ్‌లను చేపడతామన్నారు. దీనివల్ల గిరిజన భూములకు సంబంధించిన వివాదాలు, వారిలో ఉన్న ఆందోళనలు తొలగిపోతాయని, అవసరమైతే గిరిజనుల హక్కులను కాపాడేందుకు ప్రస్తుత భూచట్టాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. ప్రజా ఆరోగ్య విషయంలో సరికొత్త పాలసీని వివరిస్తూ, కేరళ మాజీ ముఖ్యమంత్రి దివంగత ఉమెన్ చాండీ జ్ఞాపకార్థం ఒక ఉచిత ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు గవర్నర్ ప్రకటించారు. ఈ 'ఉమెన్ చాండీ ఆరోగ్య బీమా పథకం' కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు భారీ ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ప్రస్తుతం ఉన్న 'కారుణ్య బీమా పథకం'ను ఇందులో విలీనం చేస్తారా లేదా అనే వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు.
కాగా, గవర్నర్ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శల దాడికి దిగాయి. గవర్నర్ ప్రసంగంలో ఎలాంటి స్పష్టమైన విధానాలు కానీ, కేరళ భవిష్యత్తుకు సంబంధించిన దిశానిర్దేశం (రోడ్‌మ్యాప్) కానీ లేవని మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత పినరయి విజయన్ ఆరోపించారు. అసలు ఈ ప్రసంగంలో రాష్ట్రాభివృద్ధిపై ఎలాంటి స్పష్టమైన విజన్ లేదని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో కేరళ రాష్ట్రాన్ని నిలువునా నిర్లక్ష్యం చేస్తుంటే, ఇక్కడున్న యూడీఎఫ్ ప్రభుత్వం నోరు విప్పకుండా మౌనంగా ప్రధాని మోదీకి లొంగిపోయిందని మండిపడ్డారు. ఆర్థిక కష్టకాలంలో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకునేలా, పేదలను ఉద్ధరించేలా ఎలాంటి కొత్త పరిశ్రమల ప్రకటనలు ఈ ప్రసంగంలో లేవన్నారు. కేరళ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని అబద్ధాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రభుత్వం శ్వేతపత్రం డ్రామాలు ఆడుతోందని విజయన్ విమర్శించారు. తాము (ఎల్డీఎఫ్) అధికారం నుంచి తప్పుకునేటప్పుడు ప్రభుత్వ ఖజానాకు రూ.5,429 కోట్లకు పైగా బదిలీ చేశామని, ఆ నిధులను దాచిపెట్టి సతీశన్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని పినరయి విజయన్ మండిపడ్డారు. గత ఐదేళ్లలో ఎల్డీఎఫ్ పాలన వల్ల కేరళ రాష్ట్ర అప్పులు 5 శాతం మేర తగ్గాయని, దేశంలో ఎక్కువ అప్పులున్న మొదటి 18 రాష్ట్రాల జాబితాలో కేరళ లేదనే నిజాన్ని కేంద్ర గణాంకాలే చెబుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎంతో విజయవంతమైన పారిశ్రామిక రంగాన్ని, కిఫ్బీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను, మహిళా సాధికారతకు చిహ్నమైన 'కుటుంబశ్రీ' పథకాలను ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుత పాలకుల తీరు చూస్తుంటే కేరళ సాధించిన నంబర్ వన్ అభివృద్ధి వేగం పూర్తిగా ఆగిపోయే ప్రమాదం కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ ప్రభుత్వోద్యోగులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి**

అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ విడుదలతో ఉద్యోగుల చిరకాల కల నెరవేరినట్లయింది. మొత్తం హామీ ఇచ్చిన రూ.6,000 కోట్లలో మొదటి విడత పోగా మిగిలిన రూ.4,000 కోట్ల బకాయిల మొత్తాన్ని కూడా ఎలాంటి ఆలస్యం లేకుండా, అనుకున్న గడువు లోపల ఉద్యోగుల వ్యక్తిగత ఖాతాల్లో నేరుగా జమ చేయడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ప్రయత్నాలు చేస్తోందని ఆర్థిక శాఖ వర్గాలు వెల్లడించాయి.
శుక్రవారం విడుదల చేసిన ఈ రూ.2,000 కోట్ల నిధులతో రాష్ట్రంలో పదవీ విరమణ పొందిన రిటైర్డ్ ఉద్యోగులకు (పెన్షనర్లు) సంబంధించిన అత్యంత కీలకమైన, సుదీర్ఘకాల బకాయిల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) బకాయిల మొత్తాన్ని ప్రభుత్వం ఒకేసారి వంద శాతం పూర్తిగా క్లియర్ చేసింది. దీనితో పాటు, రిటైర్డ్ సిబ్బందికి సంబంధించి మే 2025వ సంవత్సరం వరకు పెండింగ్‌లో ఉండిపోయిన కమ్యూటేషన్ బకాయిలను కూడా ప్రభుత్వం పైసా మిగల్చకుండా పూర్తిగా చెల్లించేసింది. ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం, ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల చేతికి డబ్బులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు ముఖ్యమంత్రికి, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఈ నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేకంగా మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమనిధికి, వారి భద్రతకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఉద్యోగ జేఏసీ నాయకులకు ఇచ్చిన మాట ప్రకారం.. వంద రోజుల్లో బకాయిలు తీరుస్తామన్న ప్రణాళికలో భాగంగానే ఈ రూ.2,000 కోట్ల విడుదలను ఒక విజయంగా భావిస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్, మే 2025 వరకు ఉన్న కమ్యూటేషన్ బకాయిల చెల్లింపుతో వృద్ధులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పక్కా ఆర్థిక ప్రణాళికతో మిగిలిన రూ.4,000 కోట్ల బకాయిలను కూడా నిర్ణీత గడువులోగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి ప్రభుత్వం శరవేగంగా కసరత్తు చేస్తోందని భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఇది నిజమైన ప్రజా ప్రభుత్వమని, ఉద్యోగుల ముఖాల్లో ఆనందం చూడటమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ దేశంలోనే నెం.1

**మొదటిపేజీ తరువాయి**

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తుండటంతో రైతులు ఈ సాగు వైపు విపరీతంగా ఆకర్షితులవుతున్నారని మంత్రి పేర్కొన్నారు.
రాష్ట్రంలో ఆయిల్ పామ్ ప్రస్తుత సాగు విస్తీర్ణం మరియు రైతుల భాగస్వామ్యం గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గణాంకాలతో సహా విశ్లేషించారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం లక్షా 16 వేల హెక్టార్ల భూమిలో ఆయిల్ పామ్ తోటల సాగు అత్యంత విజయవంతంగా సాగుతోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన మొత్తం 79,448 మంది రైతులు ఈ పంటను నమ్ముకుని సాగుచేస్తూ లాభాల బాటలో పయనిస్తున్నారన్నారు. ఈ తోటల పెంపకం ద్వారా రైతులకు ప్రతి ఎకరాకు సుమారు రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల వరకు నికర వార్షిక ఆదాయం వచ్చే గొప్ప అవకాశం ఉందని ప్రభుత్వ వ్యవసాయ నిపుణుల బృందం అంచనా వేస్తోందని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. దీనివల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం కానుందన్నారు.
మార్కెట్‌లో ఆయిల్ పామ్ గెలలకు లభిస్తున్న ధరలపై మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. ప్రస్తుతం మార్కెట్ నిబంధనల ప్రకారం రైతులకు ఒక మెట్రిక్ టన్ను గెలలకు రూ.23,501 గిట్టుబాటు ధరగా లభిస్తోందని చెప్పారు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి అయ్యే వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని (ఇంపోర్ట్ డ్యూటీ) పెంచాలని యోచిస్తోందని, ఈ నిర్ణయం అమల్లోకి వస్తే మార్కెట్‌లో మన దేశీయ ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు ఏకంగా రూ.25,000 వరకు పెరిగే ప్రకాశవంతమైన అవకాశం ఉందని తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ధరల పెరుగుదల వల్ల రైతులకు మరింత అదనపు లాభం చేకూరుతుందని ఆయన వివరించారు.
రైతులు పండించిన పంటను సకాలంలో ప్రాసెసింగ్ చేసి నూనె తీయడానికి వీలుగా రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనను ప్రభుత్వం వేగవంతం చేసిందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ గెలలను కోసిన కొన్ని గంటల్లోనే మిల్లుకు చేర్చాల్సి ఉన్నందున, రాష్ట్రంలో ఇప్పటికే 3 అత్యాధునిక ప్రాసెసింగ్ మిల్లులు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని చెప్పారు. వీటికి అదనంగా నూనె ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో మరో 7 కొత్త ప్రాసెసింగ్ మిల్లుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఇవి కూడా త్వరలోనే ప్రారంభం కానున్నాయని వివరించారు. దీనివల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, గిట్టుబాటు సమయం ఆదా అవుతుందని స్పష్టం చేశారు.
రాబోయే కాలంలో తెలంగాణను దేశంలోనే వంటనూనెల హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వ ప్రధాన సంకల్పమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో అదనంగా మరో 85 వేల ఎకరాల భూమిలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచాలని వ్యవసాయ శాఖకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రైతులకు అవసరమైన నాణ్యమైన మొక్కలు, రాయితీలు (సబ్సిడీలు) మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం తరఫున ఉచితంగా అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ ఉపాధి అవకాశాలను పెంచడంతో పాటు, ప్రతి రైతు కుటుంబంలో ఆర్థిక వృద్ధిని సాధించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునరుద్ఘాటించారు.

## హైదరాబాద్ పేదల సొంతింటి కల సాకారం

**మొదటిపేజీ తరువాయి**

అత్యాధునిక వసతులతో కూడిన 'అఫర్డబుల్ ఫ్లాట్ల' నిర్మాణానికి తెలంగాణ గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో కేపీహెచ్‌బీ, బాగ్‌లింగంపల్లి వంటి ప్రాంతాలలో నిర్మించిన విధంగానే, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో సరికొత్త ఎల్ఐజీ (అల్పాదాయ వర్గాలు), ఎంఐజీ (మధ్యతరాగతి వర్గాలు) ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం పూర్తి అనుమతులు మంజూరు చేసింది. భాగ్యనగరంలో ఇళ్ల స్థలాలు దొరకక ఇబ్బంది పడుతున్న సామాన్యుల కోసం జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో మొత్తం ఒక లక్ష ఫ్లాట్లను నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో సమాజంలోని నిరుపేద, అల్పాదాయ వర్గాల కోసం 70 వేల ఫ్లాట్లను, అలాగే మధ్యతరగతి ప్రజల కోసం 30 వేల ఫ్లాట్లను కేటాయించనున్నారు.
ఈ మెగా ప్రాజెక్టును విజయవంతం చేసేందుకు వీలుగా తొలి విడత పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్లను నిర్మించేందుకు గృహనిర్మాణ శాఖకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ఫ్లాట్ల నిర్మాణంలో లబ్ధిదారులకు భారీ లబ్ధి చేకూరనుంది. ముఖ్యంగా ఎల్ఐజీ కేటగిరీ కింద నిర్మించే ఫ్లాట్లలో భూమికి సంబంధించిన అవిభక్త వాటాను లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా కేటాయించనుంది. దీనికి అదనంగా, ఫ్లాట్ నిర్మాణ ఖర్చులో రూ.5 లక్షల భారీ సబ్సిడీని కూడా ప్రభుత్వం భరించనుంది. దీనివల్ల చాలా తక్కువ ధరకే పేదలకు పక్కా గృహాలు అందుబాటులోకి వస్తాయి.
ఈ ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టులను నిర్మించేందుకు నగరంలోని హౌసింగ్ బోర్డు సొంత భూములు, దిల్ సంస్థ స్థలాలు, రాజీవ్ స్వగృహ భూములతో పాటు ఖాళీగా ఉన్న ప్రభుత్వ ల్యాండ్ బ్యాంక్‌ను ఉపయోగించనున్నారు. కేంద్ర ప్రభుత్వ 'ప్రధానమంత్రి ఆవాస్ యోజన' నిబంధనలకు అనుగుణంగా ఈ గృహ సముదాయాలను నిర్మిస్తారు. అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే, ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ నిధులపై ఆధారపడకుండా, హౌసింగ్ బోర్డు తన వద్ద ఉన్న సొంత నిధులతోనే ఈ నిర్మాణాలను చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేశారు. దీనివల్ల నిధుల కొరత లేకుండా పనులు వేగంగా సాగుతాయి. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల ఆధారంగానే గృహనిర్మాణ శాఖ ఈ ఉత్తర్వులను వెలువరించింది.
ఈ ప్రాజెక్టు కోసం భూముల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. హౌసింగ్ కమిషనర్‌తో పాటు క్యూర్ పరిధిలోకి వచ్చే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించాల్సి ఉంటుంది. ఎంపిక చేసిన భూములకు ఎలాంటి టైటిల్ వివాదాలు, కోర్టు కేసులు ఉండకూడదని, ఈసీ (ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్) క్లియర్‌గా ఉండటంతో పాటు కనీస రోడ్డు సదుపాయం ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే నిర్వహణ, నోటిఫికేషన్ల జారీ, లబ్ధిదారుల విధివిధానాల ఖరారు వంటి పూర్తి బాధ్యతలు, అధికారాలను హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (వీసీ)కు ప్రభుత్వం అప్పగించింది. గతంలో అమల్లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల జీవోకు లోబడి టెండర్లు, ప్రొక్యూర్‌మెంట్ ప్రక్రియను నిర్వహించుకోవచ్చని తెలిపింది. ఈ ప్రాజెక్టుల పూర్తి వివరాలు, ధరలు, దరఖాస్తు చేసుకునే విధానాన్ని హౌసింగ్ బోర్డు త్వరలోనే అధికారికంగా ప్రకటించనుంది.
ఇదిలా ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వివరాలను వెల్లడించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా తొలి విడత కింద మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని ఆయన గుర్తుచేశారు.

## సీబీఎస్ఈ 'స్కామ్'పై ప్రధాని మోదీ మౌనం వీడాలి

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమైన విషయంగా కనిపిస్తోందని రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించారు.
ఈ స్కామ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను, పలు జాతీయ మీడియా సంస్థలు ప్రచురించిన కథనాలను రాహుల్ గాంధీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దేశ ప్రజలందరూ ఈ అక్రమాల వెనుక ఉన్న నిజాలను జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. సీబీఎస్ఈ బోర్డు పరీక్షల కోసం తెచ్చిన ఆన్‌స్క్రీన్ మార్కింగ్ డిజిటల్ వ్యవస్థను 'కోఎంప్ట్' అనే ప్రైవేట్ కంపెనీకి కట్టబెట్టడం వెనుక మొదటి రోజు నుంచే పెద్ద ఎత్తున అవినీతి కుట్ర జరిగిందని, అందుకే తాను దీనిపై స్వతంత్ర న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. దేశంలోని కోట్లాది మంది విద్యార్థులు, యువతకు తమ విద్యా వ్యవస్థలో జరుగుతున్న అసలు నిజాలను తెలుసుకునే పూర్తి హక్కు ఉందని ఆయన ఉద్ఘాటించారు.
ఈ టెండర్ ప్రక్రియలో జరిగిన విస్తుగొలిపే అంతర్గత విషయాలను రాహుల్ గాంధీ ఈ సందర్భంగా బయటపెట్టారు. సీబీఎస్ఈ బోర్డు ఈ కంప్యూటర్ స్క్రీన్ ఆధారిత మార్కింగ్ కాంట్రాక్ట్ కోసం వరుసగా మూడుసార్లు టెండర్లను ఆహ్వానించిందని చెప్పారు. మొదటిసారి టెండర్లు పిలిచినప్పుడు ఏ ఒక్క కంపెనీ కూడా ముందుకు రాలేదని, రెండోసారి పిలిచినప్పుడు సరైన అర్హతలు, సాంకేతిక ప్రమాణాలు ఉన్న వారెవరూ దరఖాస్తు చేయలేదని వివరించారు. అయితే, మూడో రౌండ్‌లోకి వచ్చేసరికి కేవలం తాము అనుకున్న 'కోఎంప్ట్' కంపెనీకి మాత్రమే ఈ భారీ కాంట్రాక్ట్ దక్కాలనే దురుద్దేశంతో, అధికారులు అంతకుముందు పెట్టిన నిబంధనలను, సాంకేతిక అర్హతలను పూర్తిగా మార్చేశారని ఆరోపించారు. ఒక ప్రైవేట్ సంస్థకు లాభం చేకూర్చడం కోసం ప్రభుత్వ నిబంధనలను ఏ విధంగా తుంగలో తొక్కారో రాహుల్ ఎండగట్టారు. కోఎంప్ట్ కంపెనీకి టెండర్ దక్కేలా చేయడానికి సీబీఎస్ఈ అధికారులు ప్రమాణాల స్థాయిని దారుణంగా తగ్గించారని రాహుల్ గాంధీ ఆరోపించారు. జవాబు పత్రాల స్కానింగ్ క్వాలిటీ (రిజల్యూషన్)ని తగ్గించడంతో పాటు, పరీక్ష పేపర్లు తారుమారు కాకుండా ఉండేందుకు అత్యంత అవసరమైన 'రోబోటిక్ స్కానర్' వాడాలనే నిబంధనను పూర్తిగా రద్దు చేశారని తెలిపారు. అలాగే, సాఫ్ట్‌వేర్ నాణ్యతను సూచించే అంతర్జాతీయ ప్రమాణమైన సీఎంఎంఐ సర్టిఫికేషన్ స్థాయిని 'లెవెల్ 5' నుంచి 'లెవెల్ 3'కి తగ్గించారని పేర్కొన్నారు. అన్నింటికంటే ఘోరంగా, ఒకవేళ జవాబు పత్రాల మూల్యాంకనంలో ఏవైనా తప్పులు జరిగితే సదరు కంపెనీపై వేయాల్సిన భారీ జరిమానాలు (పెనాల్టీలు) నిబంధనను కూడా రద్దు చేశారని వెల్లడించారు. భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన, నమ్మకమైన ఐటీ దిగ్గజ సంస్థ 'టీసీఎస్' మూడో రౌండ్ పోటీలో అర్హత సాధించినప్పటికీ దాన్ని పక్కనబెట్టి, గతంలో పరీక్షల నిర్వహణలో ఘోరమైన వైఫల్యాల రికార్డు ఉన్న కోఎంప్ట్ సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించారని మండిపడ్డారు. దీని ఫలితంగానే నేడు విద్యార్థులు సరిగ్గా స్కాన్ చేయని పేపర్లు, కనిపించకుండా పోయిన పేజీలు, సరిగ్గా పనిచేయని ఎవాల్యుయేషన్ పోర్టల్స్ గురించి రోడ్లపైకి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారని నిలదీశారు.
ఈ మొత్తం విద్యా వ్యవస్థ విధ్వంసానికి అసలు బాధ్యులు ఎవరని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ సరికొత్త డిజిటల్ విధానాన్ని దేశవ్యాప్తంగా ఒకేసారి అమలు చేయడానికి ముందు, కనీసం ఒకటి లేదా రెండేళ్ల పాటు ప్రయోగాత్మకంగా పరిశీలించాలని, మరింత ముందస్తు సన్నద్ధత (ప్రిపరేషన్) అవసరమని నిపుణులు, ఉపాధ్యాయులు సీబీఎస్ఈ బోర్డును గట్టిగా హెచ్చరించినప్పటికీ, ఎవరి ఒత్తిడి వల్ల అంత తొందరపాటుతో దీన్ని ముందుకు నెట్టారని ప్రశ్నించారు.

## దేశాన్ని వణికిస్తున్న వడగాల్పుల బీభత్సం

**మొదటిపేజీ తరువాయి**

నేరుగా సామాన్య ప్రజల ప్రాణాలను ఏ విధంగా బలితీసుకుంటున్నాయో ఈ నివేదిక కళ్లకు కట్టింది.
అమెరికాలోని ప్రతిష్టాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ'కి చెందిన 'ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్' పరిశోధకులు పియూష్ నారంగ్, అశోక్ గాడ్గిల్ సంయుక్తంగా ఈ సుదీర్ఘ అధ్యయనాన్ని నిర్వహించారు. భారతదేశంలోని అన్ని జిల్లాల్లో వాతావరణ మార్పుల వల్ల సంభవిస్తున్న మరణాలను శాస్త్రీయంగా అంచనా వేసేందుకు ఈ బృందం దేశంలోని 10 ప్రధాన నగరాల్లో నమోదైన తీవ్రమైన ఎండలు, వడగాల్పుల డేటాను లోతుగా విశ్లేషించింది. ఈ పరిశోధనా వ్యాసం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన 'ఫ్రాంటియర్స్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్' అనే సైన్స్ జర్నల్‌లో అధికారికంగా ప్రచురితమైంది. దేశంలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ నుంచి సేకరించిన జిల్లా స్థాయి అధికారిక మరణాల రికార్డులు, అలాగే 2024 జనాభా అంచనాల గణాంకాలను క్రోడీకరించి పరిశోధకులు ఈ సమగ్ర నివేదికను సిద్ధం చేశారు. ఈ అధ్యయనానికి సంబంధించిన వివరాలను పరిశోధకులు పీయూష్ నారంగ్, అశోక్ గాడ్గిల్ వెల్లడిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా జరిగిన పలు పరిశోధనలు వేడి కారణంగా మరణాలు పెరుగుతున్నాయని చెబుతున్నప్పటికీ, భారత్‌లో జిల్లా స్థాయిలో వడగాలుల ప్రభావం ఎలా ఉందనే దానిపై ఇప్పటివరకు సరైన ఖచ్చితమైన సమాచారం అందుబాటులో లేదన్నారు. ప్రస్తుతం దేశంలోని మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, హరియాణా వంటి ఉత్తర, మధ్య, తూర్పు భారతదేశ ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు నిరంతరం 45 డిగ్రీల సెల్సియస్ దాటిపోతున్నాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా సంభవించే మొత్తం ఎండ మరణాలలో అత్యధిక శాతం కేవలం ఐదు రాష్ట్రాల్లోనే కేంద్రీకృతమై ఉన్నట్లు ఈ అధ్యయనం వెల్లడించింది. ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలోనే ఎండల వల్ల ప్రజలు ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారు. కేవలం ఐదు రోజుల పాటు వడగాలులు వీస్తే ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే సుమారు 8,100 అదనపు మరణాలు సంభవిస్తున్నాయని నివేదిక పేర్కొంది. అదే సమయంలో అహ్మదాబాద్, జైపూర్, సూరత్ వంటి అధిక జనాభా కలిగిన జిల్లాల్లో ఒక్కో హీట్‌వేవ్ సమయంలో 250 మందికి పైగా అదనంగా మరణిస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. వాతావరణ మార్పుల వల్ల వెనుకబడిన ఆర్థిక వ్యవస్థలు ఉన్న రాష్ట్రాలే ఎక్కువగా నష్టపోతున్నాయని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎండల వల్ల తీవ్రంగా నష్టపోతున్న ఈ ఐదు రాష్ట్రాలు దేశ ఆర్థిక రంగానికి (జీడీపీ) అందిస్తున్న వాటా కేవలం 29 శాతం మాత్రమేనని, కానీ వడగాల్పుల వల్ల సంభవించే మొత్తం మరణాల భారంలో వీటి వాటా ఏకంగా 66 శాతంగా ఉందని వివరించారు. అంటే వెనుకబడిన లేదా పేద రాష్ట్రాలపై వాతావరణ మార్పుల ప్రభావం దాదాపు 2.3 రెట్లు ఎక్కువగా పడుతోంది. అందువల్ల నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, వాతావరణ మార్పులపై జాతీయ కార్యాచరణ ప్రణాళిక కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే విపత్తు నిధులను కేవలం ఆయా రాష్ట్రాల జీడీపీ లేదా ఆదాయం ఆధారంగా ఇవ్వకూడదని, వాతావరణ ముప్పు యొక్క తీవ్రతను బట్టి కేటాయిస్తే బాగుంటుందని పరిశోధకులు ప్రభుత్వానికి కీలక సూచన చేశారు. దేశవ్యాప్తంగా వడగాల్పుల ముప్పు అనేది కొన్ని నిర్దిష్టమైన ప్రాంతాలకే ఎక్కువగా పరిమితమై ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

# ఎరువుల కోసం అన్నదాతల ఆందోళన

- యాప్ బుకింగ్‌తో రైతులకు అగచాట్లు
- సాలూర పీఏసీఎస్ వద్ద నిరసన

**బోధన్, నిజామాబాద్ జిల్లా, మే 29(డీడీ9 వార్త) :**



సాలూర మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం రైతులు కదం తొక్కారు. ఆన్‌లైన్ బుకింగ్ విధానం రైతులకు పీడకలగా మారిందని మాకు యాప్‌లు తెలియవు, ఇంటర్నెట్ అంటే ఏంటో తెలియదు. అలాంటిది ఫోన్‌లో బుకింగ్ చేయకపోతే ఎరువులు ఇవ్వమంటే మేం ఎక్కడికి వెళ్లాలి?" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓటీపీల కోసం, బుకింగ్ కోసం గంటల తరబడి కార్యాలయాల ముందు ఎండలో నిలబడాల్సి వస్తోందని, సర్వర్లు మొరాయించి ఎరువులు అందడం లేదని వాపోయారు. అక్షరాస్యత లేని, స్మార్ట్‌ఫోన్లు లేని పేద రైతులపై ఈ డిజిటల్ భారాన్ని రుద్దడం దారుణమని, ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆన్‌లైన్ నిబంధనలను సడలించాలని వారు డిమాండ్ చేశారు. మరో పక్క ఎరువుల కోసం వస్తే, తమకు ఏమాత్రం అవసరం లేని నానో యూరియా, సాగరిక వంటి మందులను బలవంతంగా అంటగడుతున్నారంటూ అన్నదాతలు పీఏసీఎస్ సిబ్బంది తీరుపట్ల నిప్పులు చెరిగారు. తమకు కావాల్సిన ఎరువులు ఇవ్వాలంటే, ఈ అనవసర మందులను కూడా కొనాల్సిందేనని షరతులు విధించడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు పంట సాగుకు ఏది అవసరమో తెలుసు, కానీ మా మీద లేనిపోని భారం వేసి మమ్మల్ని దోచుకోవడం ఎంతవరకు సమంజసం?" అని వారు నిలదీశారు. ఆఫ్‌లైన్ ద్వారానే ఎరువులను పంపిణీ చేయాలని, లేనిపక్షంలో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

## ఎన్టీఆర్ అవార్డు ప్రధానోత్సవానికి జిల్లా న్యాయవాది సుధీర్ కుమార్ సంగెంకు ప్రత్యేక ఆహ్వానం

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 29 (డి డి 9 న్యూస్ ):-**



జిల్లాలో సామాజిక కార్యకర్తగా, న్యాయవాదిగా విశేష గుర్తింపు పొందిన అడ్వకేట్ సుధీర్ కుమార్ సంగెంకు ప్రతిష్ఠాత్మక ఎన్టీఆర్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) గారి స్మారకార్థం సామాజిక కార్యకర్తలు, సినీ ప్రముఖులు, అలాగే వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఎన్టీఆర్ అవార్డులను ప్రదానం చేస్తారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు సత్య సంగీత ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రధానోత్సవం నిర్వహించబడుతోంది.ఈ నెల 29న హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక శ్రీ త్యాగరాయ గాన సభలో ఈ కార్యక్రమం ఘనంగా జరగనుంది. ఈ వేడుకకు తెలంగాణ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, మాజీ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ మధుసూదనాచారి, మాజీ తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ వకుళాభరణం కృష్ణమోహన్, సినీ నటీమణులు రాధిక, సుప్రియ, గీతాంజలి, సత్య సంగీత ఇంటర్నేషనల్ అధ్యక్షుడు శ్రీ ఓంకార్ రాజు తదితర ప్రముఖులు హాజరుకానున్నారు.వారి సమక్షంలో అడ్వకేట్ సుధీర్ కుమార్ సంగెం అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని అవార్డుల ప్రదానంలో భాగస్వామ్యం కానుండటం జిల్లాకు గర్వకారణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ అరుదైన అవకాశం తనకు లభించడం పూర్వజన్మ సుకృతమని అడ్వకేట్ సుధీర్ కుమార్ సంగెం ఆనందం వ్యక్తం చేశారు.

## AITUC ఆదిలాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 29 (డి డి 9 ):-**

బోథ్ లోని శంకర్ రావు భవన్ లో AITUC జిల్లా అధ్యక్షులు భారతల గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యవర్గ సమావేశం కు ముఖ్యతిథిగా AITUC రాష్ట్ర కార్యదర్శి S.విలాస్ గారు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కేంద్రం లో BJP మోడీ ప్రభుత్వం 2014 లో ఏర్పడ్డ తరువాత బడా పెట్టుబడి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కార్మికుల శ్రమను దొచి పెట్టడం కోసమే 100 సంవత్సరాలకు పైగా పోరాడి సాధించు కున్న 44కార్మిక చట్టాలను కుదించి 4 కోడ్ లుగా తీసుకోచ్చి కార్మికుల నడ్డి విరుస్తూ 8 గంటల పని దినాన్ని 10 నుండి 12 గంటలకు పెంచే కుట్రలు కుతంత్రాలు BJP మోడీ ప్రభుత్వం చేస్తుందని BJP పై మండిపడ్తూనే ఖబర్దర్ BJP ప్రభుత్వమా దేశంలో దాదాపుగా 55 కోట్ల మంది కార్మికులు ఉన్నారు కార్మికులు కన్నెర్రా చేస్తే నీ ప్రభుత్వం ను కూల్చడం పెద్ద మాటకదు ఇప్పటికైనా మించింది లేదు మీ ప్రభుత్వం తీసుకోచ్చిన 4కోడ్ లను వెంటనే రద్దు చేసి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని BJP ప్రభుత్వంను డిమాండ్ చేశారు లేని పక్షం లో ఈ సంవత్సరం ఆఖరి లోగా జిల్లా రాష్ట్ర మహాసభ లు జరుపుకొని మహాసభలల్లో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యాచరణ రూపొందించుకొని రానున్న రోజుల్లో మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కాబోతున్నామని కేంద్ర ప్రభుత్వం ను హేచ్చరించారు.ఈ కార్యవర్గ సమావేశం లో AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ కార్యవర్గ సభ్యులు A. చంద్రకళ, కీర్తి రమణ, K. గంగయ్య, K. గోదావరి, SK. ఉస్మాన్, J. రుక్మిణి, ఆలం, లు ఉన్నారు




## VOA లకు మద్దతుగా సమ్మెకు సంఘీభావం తెలిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మరియు మాజీ మంత్రి జోగు రామన్న

- VOA డిమాండ్లు నెరవేర్చకపోతే అసెంబ్లీ ముట్టడిద్దాం
- ప్రభుత్వం వెంటనే VOA ల డిమాండ్లను నెరవేర్చాలి

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 29 (డి డి 9 న్యూస్ ):-**

తెలంగాణ రాష్ట్ర IKP VOA జాయింట్ అక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కలక్టరేట్ ఎదుట గత 13 రోజుల నుంచి VOA లు నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతూ మాజీ మంత్రి జోగు రామన్న గారు మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేటి మంత్రి సీతక్క ఇదే VOA లకు రూ. 26,000 జీతం అందించాలని అసెంబ్లీలో డిమాండ్ చేశారు. మరి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది సీతక్క గారే మంత్రిగా ఉన్నారు మరి ఇప్పుడు 26 వేల జీతం ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం అంటే ఇలా ఎండలో కూర్చోబెట్టడం కాదని అన్నారు. జూన్ లోపల డిమాండ్లను నెరవేర్చకపోతే వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. IKP VOA లకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో IKP VOA JAC జిల్లా అధ్యక్షులు తాజాద్దీన్, గౌరవ అధ్యక్షులు తొగటి లక్ష్మణాచారి, ప్రధాన కార్యదర్శి గడదే అరుణ, కోశాధికారి పవార్ శ్యామ్ రావ్, నాయకులు బోథ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ రవీందర్, రమణ తదితరులు పాల్గొన్నారు.





## బోథ్ మార్కెట్ కు లారీలు పంపిస్తా - ఆందోళన చెందకండి

- రైతులకు కనీస సౌకర్యాలు కల్పించక ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది
- బోథ్ మార్కెట్లో రైతులతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 29 (డి డి 9 ):-**

బోథ్ మార్కెట్ యార్డులో శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అకస్మాత్తుగా సందర్శించారు. అకాల వర్షాల కారణంగా రైతులు పడుతున్న ఇబ్బందులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బోథ్ మార్కెట్ యార్డుకు తక్షణమే లారీలను పంపిస్తానని రైతులు ఓపికతో ధైర్యంగా ఉండాలన్నారు. ఎకరానికి 10 క్వింటాల్లే కొనుగోలు చేసి రైతులను ఓవైపు ఇబ్బంది పెడుతూ మళ్ళీ కోన్న పంటలను రవాణా చేయకుండా కేవలం కాట చేసి రైతులను ఎండనక వాననక పడిగాపులు కాసేలా ఇబ్బందులు పెడుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులకు పూర్తిగా మద్దతుగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట ఎంపిడిఓ రమేష్, పిఏసీఎస్ అధికారులు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు స్వామి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సర్పంచులు రాజేందర్, రవీందర్, బాబులాల్, నాయకులు ఎలుక రాజు, నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్, విడిసి పోతన్న, రమణ గౌడ్, వార్డు మేంబర్ ప్రవీణ్, గంగమల్లు, రమణ రెడ్డి, తదితరులు ఉన్నారు.








## ఎమ్మార్పీఎస్ నల్ల జెండాలతో నిరసన

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త )**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లాలో మెజార్టీగా జనాభా ఉన్న మాదిగలకు ఏ ఒక్కరికీ మండల అధ్యక్షులుగా ఇవ్వకపోవడంతో నిరసనగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చిన అనంతరం నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేస్తూ.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ ఇటీవల జిల్లా వ్యాప్తంగా 23 మండలాలలో జరిగిన మండల అధ్యక్ష పదవుల నియామకాలలో ఒక్క మాదిగ నాయకుడికి కూడా అవకాశం కల్పించలేదు. అలాగే జిల్లా స్థాయిలో ఎస్సీ సెల్ చైర్మన్ సహా ఇతర నామినేటెడ్, పదవులలో కూడా మాదిగలకు చోటు ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం చేశారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న మాదిగలను కేవలం జెండాలు మోసే కార్యకర్తలుగానే గుర్తిస్తూ, రాజకీయంగా ఎదగకుండా అడుగడుగునా అవమానిస్తున్నారు. మాదిగ సమాజాన్ని రాజకీయంగా అణగదొక్కే కుట్రలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొనసాగుతున్నాయి అని ఈ అన్యాయాలపై నిరసనగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జూన్ 1న ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు న్యాయం జరిగే విధంగా స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని లేనియెడల మాదిగల నుండి కాంగ్రెస్ పార్టీ రాజకీయ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బాక సుభాష్ మాదిగ, గోటిముఖేల్ మధుకర్ సిరిసిల్ల భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిట్టి రవి, కాష్పాక విష్ణు, మచ్చ గంగయ్య, ఆరెపల్లి రవి, జుట్టు మల్లేష్, కొత్తూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.





## భక్తి శ్రద్ధలతో మాలిక్ బాబా కు మలీదా ఉత్సవం

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : డిడి 9 వార్త**

ఆదిలాబాద్ జిల్లా బజార్ హతన్నూర్ మండలం వర్తమాన్నూర్ గ్రామములో గత అరవై ఐదు సంవత్సరాలు గా ప్రతీ సంవత్సరాలనుండి బాబా మాలక్ సబ్ దస్తగిరి బాబా దేవాలయం లో మలీదా ఉత్సవాలు నిర్వహించటం. ఆచారం గా మారింది. ప్రజలకు గతంలో వర్షాలు లేక బాధపడుతున్న సమయం లో బాబా మాలిక్ సబ్ దర్గా వద్ద మలీదా సమర్పించిన ప్రతీ సారి గ్రామములో వర్షాలు మొదలైయేవి. ప్రతీ సంవత్సరం భక్తులు మొక్కులు చెల్లించే వారు. ఒక ఆచారం లాగా ఉండేది గ్రామస్థులు ఉదయాన్నే లేచి ఒక్క పూట భోజనం చేసి పిండివంటలు, నెయ్యి, బెల్లం, తో మలీదా ప్రసాదాన్ని బాబా మాలిక్ సబ్ కు సర్పించేవారు. వారు మొక్కుకున్న కోరికలను కొంగు బంగారమై ఎంతో మంది కి కోరికలు తిరి సంతోషం గా జీవిస్తున్నారు. అదే ఆచారం తో గ్రామములో మలీదా ఉత్సా వాణ్ణి నిర్వహించి. మొక్కులు చెల్లించుకున్నారు.

## యువ నాయకుడు ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ సోయం బాపు రావుకు ఘన సన్మానం

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 29 (డి డి 9 ):**

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ చట్ల ఉమేష్, డీసీసీ అధికార ప్రతినిధి పాసుల చంటి గారు పాల్గొని సోయం బాపు రావు గారిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. యువత పార్టీకి ప్రధాన బలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ లోలపు పోశెట్టి, ధన్నూర్ సర్పంచ్ రోహిణి వినయ్ రెడ్డి, కుచ్లాపూర్ సర్పంచ్ నారాయణ, నక్కలద సర్పంచ్ నవీన్, ప్రఫుల్ రెడ్డి, షామేందర్ రెడ్డి, అందూర్ సర్పంచ్ పృథ్వీ, చిల్కూరి రమేష్ రెడ్డి, పుంద్రు విజయ రాజా రెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.*అనంతరం కాంగ్రెస్ కార్యకర్త అలీమ్ నూతన షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీ సోయం బాపు రావు గారు హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అలీమ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.





## మిషన్ భగీరథ ఎలక్ట్రీషియన్లు, పంప్ ఆపరేటర్ల సమ్మెను విరమింపజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- **మారుమూల గ్రామాల్లో ఆగిపోయిన మిషన్ భగీరథ నీటిని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 29 (డి డి 9 ):-**


బోథ్ నియోజకవర్గంలోని మిషన్ భగీరథ ఎలక్ట్రీషియన్లు, పంప్ ఆపరేటర్లు మారుమూల ప్రాంతాల్లో నీరు ఆపేసి సమ్మె చేయడంతో గ్రామాల్లో భగీరథ నీరు ఆగిపోవడంతో ప్రజలు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే ఈరోజు నెరడిగొండ మండల కేంద్రంలో మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించి వారి సమ్మెను విరమింపజేశారు. తక్షణమే నీరు విడుదల చేసేలా కృషి చేశారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ SE శ్రావణ్ కుమార్ , DE రమాకాంత్, AE దివాకర్, సూపర్వైజర్ నాగరాజు పాల్గొన్నారు.

## బోథ్ వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన సోయం బాపూరావు

- **సోయం బాపూరావు గారిని సన్మానించిన మార్కెట్ కమిటీ చేర్మెన్ సత్యనారాయణ .**

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 29 (డి డి 9 ):-**

బోథ్ వ్యవసాయ మార్కెట్ ను ఈరోజు మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్లే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు సందర్శించారు. జొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిష్టమన్నారు. అనంతరం బోథ్ మార్కెట్ కమిటీ చేర్మెన్ మల్లెపూల సత్యనారాయణ. సోయం బాపూరావు గారిని శాలువాతో సత్కరించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రఫుల్ రెడ్డి, చట్ల ఉమేష్, షేమెందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు



## పిన్నికుంట చెరువు పనుల్లో వేగం పెంచండి : ఎంపీడీఓ శ్రీనివాస్

**బోధన్, నిజామాబాద్, మే 29(డీడీ9 వార్త) :**

సాలూర మండల కేంద్రంలోని పిన్నకుంట చెరువు వద్ద చేపట్టిన ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ శ్రీనివాస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫీల్డ్ అసిస్టెంట్ తో మాట్లాడుతూ... ప్రస్తుతం జరుగుతున్న పనులలో కార్మికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని ఆదేశించారు. కూలీల సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయాలని, ఎటువంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత కఠినతరం చేయాలని ఆయన స్పష్టం చేశారు.



## ఎన్నికల హామీలు అమలు చేయాలి

**నర్వ, మే 29(డీడీ9 వార్త):**



ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని నర్వ మండల టీఆర్ఎస్ నాయకులు బి.ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం యాసంగి పంటకు రెండు ఎకరాలకు మాత్రమే రూ.12 వేల చెల్లించిందని విమర్శించారు. రైతులు విత్తనాలు వేసుకునే సమయం వచ్చినా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 63 లక్షల మంది రైతులకు ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా అందించాలని కోరారు. అలాగే అవ్వాతాతల పెన్షన్‌ను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీ పోరాట యోధులపై అక్రమ కేసులు కొట్టివేత

**బోధన్, నిజామాబాద్ జిల్లా, మే 29(డీడీ9 వార్త) :**



నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘకాలంగా పోరాడుతున్న నాయకులకు బోధన్ కోర్టులో ఊరట లభించింది. 2018లో ఫ్యాక్టరీ రక్షణ కమిటీ మరియు తెలంగాణ సామాజిక పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల సందర్భంగా తమపై పోలీసులు బనాయించిన అక్రమ కేసులను కోర్టు కొట్టివేసింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకుని, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నడిపిస్తామని నాటి పాలకులు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ 2018లో రైతులు, కార్మికులు ఆందోళన బాట పట్టారు. నిజాం షుగర్ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 200 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు, అలాగే అంబేద్కర్ చౌరస్తాలో ఆమరణ నిరాహార దీక్షలు జరిగాయి. వీటిని పోలీసులు భగ్నం చేయడంతో, దానికి నిరసనగా పిలుపునిచ్చిన బోధన్ బంద్ సందర్భంగా బీర్కూర్ శంకర్, బి. మల్లేష్, పుట్ట వరదయ్య, దివంగత వి. రాఘవులు, గుమ్ముల గంగాధర్, జంబిశెట్టి శంకర్, ఏషాల గంగాధర్, సుల్తాన్ సాయిలు, సింగం రాములు యాదవ్, గోపి తదితరులపై అక్రమంగా కేసులు నమోదు చేశారు. ఈ కేసుల నిమిత్తం గత ఎనిమిదేళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న నాయకులపై ఆరోపణలను నిరూపించడంలో పోలీసులు విఫలమయ్యారు. తగిన సాక్ష్యాధారాలు లేకపోవడంతో, విచారించిన కోర్టు వారు నిర్దోషులని తీర్పునిస్తూ కేసును కొట్టివేసింది. ఈ సందర్భంగా ప్రజా నాయకులు మాట్లాడుతూ... ఫ్యాక్టరీని నడిపిస్తామని హామీ ఇచ్చి మోసం చేసిన పాలకుల చర్యలను ప్రశ్నించినందుకు తమపై కేసులు పెట్టారని పేర్కొన్నారు. ఈ విజయం కేవలం తమది మాత్రమే కాదని, ఫ్యాక్టరీ కోసం పోరాడిన రైతులు, కార్మికులు మరియు బోధన్ ప్రజలదని ఆయన అభివర్ణించారు.

## కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ కార్యదర్శిగా మధుసూదన్ బాధ్యతల స్వీకరణ

**నిజామాబాద్ జిల్లా, మే 29(డీడీ9 వార్త) :**

కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్నలు ఘనంగా సత్కరించారు. పదోన్నతిపై కమ్మర్‌పల్లికి విచ్చేసిన మధుసూదన్‌ను వారు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ బుచ్చన్నలు మాట్లాడుతూ, మార్కెట్ కమిటీలో విధులు నిర్వర్తించేటప్పుడు అధికారులందరినీ సమన్వయం చేసుకుంటూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మార్కెట్ అభివృద్ధిలో కార్యదర్శి తనదైన ముద్ర వేయాలని వారు ఆకాంక్షించారు.

గతంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో గ్రేడ్III కార్యదర్శిగా పనిచేసిన మధుసూదన్, పదోన్నతి ద్వారా గ్రేడ్II కార్యదర్శిగా కమ్మర్‌పల్లికి బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఇంచార్జ్ కార్యదర్శి రాజు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భీంగల్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులకు ఘన సన్మానం

**నిజామాబాద్ జిల్లా, మే 29(డీడీ9 వార్త) :**

భీంగల్ పట్టణంలోని లండన్ కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు పర్స అనంతరావులను ఘనంగా సన్మానించారు. ప్రజా సేవలో వారు చేస్తున్న కృషిని అభినందిస్తూ పాఠశాల యాజమాన్యం వారిని శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా మల్లెల లక్ష్మణ్ మాట్లాడుతూ... తనను గుర్తించి గౌరవించిన స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని, అటువంటి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విద్యాసంస్థలు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్య సభ్యులు గజ్జల చైతన్య, డా. పడాల పురేందర్, పర్సా నవీన్, కొమ్ము భూమేశ్వర్, నీలకంఠం, కర్నె లక్ష్మణ్, శివచరణ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వనపర్తిలో ఒక్కపూరి గుడిసె లేకుండా ఇండ్లు నిర్మిస్తాం

- **ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం**
- **ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి, మే 29(డీడీ9 వార్త):**



వనపర్తి నియోజకవర్గంలో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి, భవిష్యత్తులో ఒక్క పూరిగుడిసె కూడా లేకుండా అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులు, ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమానికి పెద్దపీట ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశామని తెలిపారు. వనపర్తి జిల్లాలోనే మహిళల ఉచిత ప్రయాణానికి ఇప్పటివరకు రూ.30.29 కోట్లు ఆర్టీసీకి చెల్లించినట్లు వెల్లడించారు. ఆరోగ్య భీమా పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు చెప్పారు. జిల్లాలో 30 వేల కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి, ప్రతి కార్డుపై సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్‌లు, అల్పాహారం, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.207 కోట్లతో 500 పడకల ఆస్పత్రి మంజూరైనట్లు తెలిపారు.అదేవిధంగా ఐటీ టవర్, పాలిటెక్నిక్ కళాశాల భవనాల అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించామని చెప్పారు. పట్టణంలో రూ.70 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించగా, మరో రూ.30 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు వేగం ఇప్పటికే 546 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, స్థలాలు లేని నిరుపేదలకు వెయ్యి ప్లాట్లు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ గృహప్రవేశాల సందర్భంగా లబ్ధిదారులకు స్వంత ఖర్చులతో పట్టు బట్టలు అందిస్తున్నట్లు తెలిపారు.

**మహిళలకు ఉపాధి అవకాశాలు**

త్వరలో మహిళలకు డీజిల్ బంక్, సూపర్ మార్కెట్, రైస్ మిల్, గోదాముల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.83.76 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. మొదటి విడతలో 12,669 ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయగా, రెండో విడతలో 15 వేల చీరలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

**రూ.3.40 కోట్ల చెక్కుల పంపిణీ**

కార్యక్రమం అనంతరం మహిళా సంఘాలకు రూ.3.40 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కిమ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**నిజామాబాద్ జిల్లా, మే 29(డీడీ9 వార్త) :**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రధాన ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని అధికారులు స్పష్టం చేశారు. కమ్మర్‌పల్లి మండలంలోని కొనసముందర్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన మహిళా వారోత్సవాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మండల అభివృద్ధి అధికారి రాజా శ్రీనివాస్, టీజీబీ చీఫ్ మేనేజర్ విలాస్ జ్యోతిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 12 మహిళా సంఘాలకు రూ.2 కోట్ల విలువైన రుణాల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ... మహిళలు కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా ఆర్థికంగా బలోపేతం కావాలని, తద్వారా గ్రామాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో మహిళలు రాణించేలా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన తెలిపారు. బ్యాంకుల ద్వారా పొందిన రుణాలను వృథా చేయకుండా పాడి పరిశ్రమ, కిరాణా దుకాణాలు, కుట్టు యంత్రాలు వంటి స్వయం ఉపాధి మార్గాల్లో పెట్టుబడిగా పెట్టి, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే అది పిల్లల విద్య, కుటుంబ సంక్షేమం మరియు గ్రామాభివృద్ధిపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జారం రాకేష్, ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్, దక్కన్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైడి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సామ మహేందర్, చెంగల అశోక్, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.



## ఐపీఎల్ 2026లో ఘోర పరాభవం.. లక్నో కెప్టెన్సీ నుంచి తప్పుకున్న రిషబ్ పంత్

- **ఐపీఎల్‌లో 14 మ్యాచ్‌లకు గాను పదింట లక్నో ఓటమి**
- **పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచిన లక్నో**
- **రిషబ్ పంత్ తప్పకుంటానని చెప్పడంతో అంగీకరించిన యాజమాన్యం**

**డిడి9 వార్త:**

లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్టు కెప్టెన్సీ నుంచి రిషబ్ పంత్ వైదొలిగాడు. ఈ మేరకు ఎల్ఎస్‌జీ ప్రకటన చేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్‌లకు గాను కేవలం నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. ఈ నేపథ్యంలో నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకుంటానని రిషబ్ పంత్ కోరాడని, అందుకు తాము అంగీకరించినట్లు లక్నో యాజమాన్యం తన 'ఎక్స్' వేదిక ద్వారా వెల్లడించింది.

కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకుంటానని రిషబ్ పంత్ జట్టును కోరాడని, ఆయన కోరికను యాజమాన్యం అంగీకరించిందని లక్నో క్రికెట్ డైరెక్టర్ టామ్ మూడీ వెల్లడించాడు. ఇంతకాలం రిషబ్ పంత్ ఎంతో సహకారం అందించాడని పేర్కొన్నాడు. ఇప్పుడు జట్టును తిరిగి పునర్నిర్మించడంపై దృష్టి సారిస్తామని అన్నాడు.

రిషబ్ పంత్ ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఎనిమిది సీజన్‌లలో ఆడాడు. 2025 ఐపీఎల్‌కు ముందు వేలంలో అతడిని లక్నో రూ.27.50 కోట్లకు కొనుగోలు చేసి, ఆ తర్వాత సారథ్య బాధ్యతలను అప్పగించింది. గత ఐపీఎల్‌లో లక్నో 14 మ్యాచ్‌లకు గాను ఆరు గెలుచుకుని పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. 2026 ఐపీఎల్‌లో రిషబ్ పంత్ 312 పరుగులు చేశాడు. కానీ జట్టు 10 ఓటములతో అట్టడుగు స్థానంలో నిలిచింది. 2022లో ప్రారంభమైన లక్నో జట్టుకు వరుస మూడు సీజన్‌లలో కేఎల్ రాహుల్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. రెండుసార్లు ప్లేఆఫ్‌కు, ఒకసారి ఏడో స్థానంలో నిలిచింది.




## మైదానంలో చిచ్చరపిడుగు.. గదిలో మాత్రం చిన్న పిల్లాడే.. వైభవ్ సూర్యవంశీ స్పెషల్ స్టోరీ!

- **ఐపీఎల్ 2026లో సత్తా చాటుతున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ**
- **600కు పైగా పరుగులతో ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచిన యంగ్ ప్లేయర్**
- **ఎంత ఒత్తిడి ఉన్నా మానసిక ప్రశాంతత కోసం కార్టూన్లు చూస్తానని వెల్లడి**
- **గత సీజన్‌లోనే తొలి మ్యాచ్ తొలి బంతికే సిక్స్.. మూడో మ్యాచ్‌లోనే సెంచరీతో రికార్డ్**

**డిడి9 వార్త:**

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక పేరు మార్మోగిపోతోంది. అతనే రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే అసాధారణ బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటికే 600కు పైగా పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా కొనసాగుతున్నాడు. బుమ్రా, కమిన్స్, హేజిల్‌వుడ్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్ల బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ 'ఫియర్‌లెస్ ప్రాడిజీ' అనే పేరు తెచ్చుకున్నాడు. మైదానంలో ఇంతటి పరిణతి చూపిస్తున్నా, గదిలోకి వెళితే మాత్రం అతను ఇప్పటికీ కార్టూన్లు చూసే ఓ చిన్న పిల్లాడే.

తన ఈ అలవాటు గురించి వైభవ్ స్వయంగా వెల్లడించాడు. జియోస్టార్‌తో మాట్లాడుతూ.. "రెండేళ్ల క్రితం ఇంట్లో ఉన్నప్పుడు మ్యాచ్‌లు ఆడినా, ప్రాక్టీస్ చేసినా ఖాళీ సమయం దొరికితే కార్టూన్లు చూసేవాడిని. అది నాకు చాలా ఆనందాన్నిచ్చేది. ఇప్పటికీ నాకు మానసిక ప్రశాంతత కావాలనిపించినా, కాస్త రిలాక్స్ అవ్వాలనుకున్నా కార్టూన్లు చూస్తాను. గదిలో సౌకర్యంగా కూర్చుని నాకు నచ్చిన కార్టూన్లు చూస్తుంటే చాలా హాయిగా అనిపిస్తుంది. అచ్చం ఇంట్లో ఉన్న భావన కలుగుతుంది" అని తన మనసులోని మాటను పంచుకున్నాడు.

ఐపీఎల్ 2025 వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్ ఈ యువ ప్రతిభను గుర్తించింది. రూ.1.10 కోట్లకు అతడిని సొంతం చేసుకుంది. ఆ క్షణాలను గుర్తుచేసుకుంటూ.. "వేలం దుబాయ్‌లో జరుగుతున్నప్పుడు నేను కూడా అక్కడే ఉన్నాను. ట్రయల్స్ తర్వాత టీమ్ మేనేజర్ రోమి భిందర్ సర్ నాకు ఫోన్ చేసి, నన్ను కొనుగోలు చేయబోతున్నట్లు చెప్పారు. వేలంలో కొన్నాక ఫోన్ చేసి అభినందనలు తెలిపారు" అని చెప్పాడు.

గత సీజన్‌లో అరంగేట్రం చేసిన వైభవ్, ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచి తన రాకను ఘనంగా చాటాడు. ఆడిన మూడో మ్యాచ్‌లోనే సెంచరీ చేసి తన కుటుంబానికి, తనకు గర్వకారణంగా నిలిచాడు. ఇప్పుడు అదే ఊపును కొనసాగిస్తున్నాడు. ఇటీవలే సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఇప్పుడు క్వాలిఫయర్2లో గుజరాత్ టైటాన్స్‌తో తలపడేందుకు సిద్ధమవుతున్న వైభవ్, తన అద్భుత ఫామ్‌ను కొనసాగించాలని పట్టుదలగా ఉన్నాడు.



## "ఇక నా వల్ల కాదు.." ఐపీఎల్ మధ్యలోనే చెప్పేసిన హార్దిక్ పాండ్యా..?

- **తీవ్ర మానసిక ఒత్తిడి, అలసటలో ఆల్‌రౌండర్**
- **సీజన్ మధ్యలోనే మేనేజ్‌మెంట్‌కు సమాచారం**
- **రెండేళ్లుగా అభిమానుల హేళనలతో విసుగు**
- **వేలంలోకి లేదా ట్రేడింగ్ ద్వారా మరో జట్టులోకి**

**డిడి9 వార్త:**

ముంబై ఇండియన్స్ జట్టులో కొంతకాలంగా సాగుతున్న అంతర్గత విభేదాలు, కెప్టెన్సీ వివాదం ఎట్టకేలకు ముగింపునకు వచ్చినట్లు కనిపిస్తోంది. తీవ్రమైన మానసిక ఒత్తిడి, శారీరక అలసటతో సతమతమవుతున్న ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. ముంబై ఫ్రాంచైజీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఐపీఎల్ సీజన్ మధ్యలోనే జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకొన్న వెంటనే హార్దిక్ తన నిర్ణయాన్ని యాజమాన్యానికి స్పష్టం చేశారని ఐపీఎల్ కు చెందిన ఓ అధికారి వెల్లడించారు. ఇరు వర్గాల అంగీకారంతోనే ఈ విడిపోయే ప్రక్రియ జరగనున్నట్లు సమాచారం.

**రోహిత్ శర్మ స్థానంలో వచ్చి**

2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ అభిమానుల గుండెల్లో కొలువైన రోహిత్ శర్మను తప్పించి, హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించడం పెద్ద వివాదానికి దారితీసింది. అప్పటి నుంచి మైదానంలోకి హార్దిక్ ఎప్పుడు వచ్చినా సొంత అభిమానులే అతనిపై పెద్ద ఎత్తున హేళనలు చేస్తూ వచ్చారు. ఈ పరిణామాలు హార్దిక్‌ను తీవ్రంగా కలచివేసినట్లు తెలుస్తోంది. ''గత మూడేళ్లుగా హార్దిక్ ఎంతో ఒత్తిడిని భరిస్తున్నాడు. పైకి అంతా బాగానే ఉందని నవ్వినా.. లోపల మాత్రం తీవ్రంగా నలిగిపోయాడు. దీనికి తోడు వెన్నునొప్పి గాయం కూడా వేధించింది'' అని సదరు అధికారి తెలిపారు.

**సీనియర్ల సహకారం కరవు?**

2021లో హార్దిక్ వదిలి వెళ్లిన ముంబై డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం, 2024లో అతను తిరిగి వచ్చేసరికి పూర్తిగా మారిపోయిందని విశ్లేషకులు చెబుతున్నారు. జట్టులోని సీనియర్ ఆటగాళ్లు హార్దిక్ కెప్టెన్సీతో ఏకీభవించలేకపోయారు. భారత టీ20 జట్టుకు ఆడేటప్పుడు వంద శాతం నిబద్ధతను కోరుకునే కొందరు సీనియర్లు.. ఐపీఎల్‌లో హార్దిక్ నాయకత్వంలో ఆడేటప్పుడు మాత్రం అతనికి ఆ స్థాయిలో సహకరించలేదనే భావన బాగా గాయపరిచినట్లు తెలుస్తోంది. అందరూ వేర్వేరు దిశల్లో లాగుతున్నప్పుడు ఎంతటి ఆటగాడైనా మానసికంగా అలసిపోవడం సహజం.




**తదుపరి అడుగు ఎటువైపు?**

ముంబై ఇండియన్స్‌తో హార్దిక్ ప్రయాణం ముగిసిందనేది స్పష్టమౌతున్నా అతను నేరుగా మెగా వేలంలోకి వస్తాడా లేక ట్రేడింగ్ పద్ధతి ద్వారా మరేదైనా జట్టుతో ఒప్పందం కుదుర్చుకుంటాడా అనేది ఇంకా తేలలేదు. మానసిక ప్రశాంతత కోసం చూస్తున్న హార్దిక్ పట్ల చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై ఈ ఏడాది ఆగస్టు నాటికి పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## 'వెళ్లి అద్దం కొనుక్కోండి..': కోచ్ ఘాటు వ్యాఖ్యలే మా ప్రపంచకప్ గెలుపునకు కారణమన్న హర్మన్‌ప్రీత్!

- **2025 వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఘన విజయం**
- **వరుస ఓటములతో ఓ దశలో కుంగిపోయిన జట్టు**
- **కోచ్ అమోల్ ముజుందార్ క్లాస్‌తో పెరిగిన కసి**
- **సెమీస్‌లో ఆస్ట్రేలియాపై, ఫైనల్లో సౌతాఫ్రికాపై గెలుపు**
- **సోషల్ మీడియాకు దూరంగా ఉంటానన్న హర్మన్‌ప్రీత్**

**డిడి9 వార్త:**

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 టైటిల్‌ను భారత జట్టు కైవసం చేసుకోవడం వెనుక డ్రెస్సింగ్ రూమ్‌లో జరిగిన ఓ ఆసక్తికరమైన ఘటనను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బయటపెట్టింది. టోర్నమెంట్‌లో వరుసగా మూడు ఓటములతో భారత్ ఇంటిదారి పట్టేలా కనిపించిన తరుణంలో.. హెడ్ కోచ్ అమోల్ ముజుందార్ ఇచ్చిన గట్టి హెచ్చరిక టీమ్ రూపురేఖలనే మార్చేసిందని వెల్లడించింది.

**కోచ్ గొంతు పెంచడం అదే మొదటిసారి**

టోర్నీలో వరుసగా రెండు విజయాలతో ఆరంభించిన భారత్, ఆ తర్వాత వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి తర్వాత డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం ఎంతో నిశ్శబ్దంగా మారిపోయిందని హర్మన్‌ప్రీత్ గుర్తు చేసుకుంది. ''సాధారణంగా ఎంతో మృదువుగా మాట్లాడే అమోల్ సార్.. ఇంగ్లండ్ మ్యాచ్ తర్వాత ఒక్కసారిగా గొంతు పెంచాడు. 'వెళ్లి మార్కెట్లో ఒక అద్దం కొనుక్కోండి.. అందులో మీ ముఖాలు చూసుకుని మీరేం చేస్తున్నారో, ఈ దశలో మీరేం చేయాలో ఆలోచించుకోండి' అని మొహం మీదే అనేశాడు. కోచ్ అన్నదాంట్లో ఎలాంటి తప్పు లేకపోవడంతో మేమంతా దాన్ని పాజిటివ్‌గా తీసుకున్నాం'' అని హర్మన్‌ప్రీత్ చెప్పింది.

**ఆ తర్వాతే అసలైన విశ్వరూపం**

కోచ్ ఇచ్చిన ఆ ఒక్క క్లాస్‌తో ఆటగాళ్లలో కసి పెరిగిందని తర్వాత న్యూజిలాండ్‌పై గెలిచి టోర్నీలో నిలిచామని హర్మన్‌ప్రీత్ వివరించింది. నాకౌట్ దశలో బలమైన ఆస్ట్రేలియాను సెమీఫైనల్లో కుప్పకూల్చామని, ఆ తర్వాత ఫైనల్లో సౌతాఫ్రికాను ఓడించి మర్చిపోలేని రీతిలో ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడామని చెప్పింది. పెద్ద టోర్నమెంట్ల సమయంలో తాను సోషల్ మీడియాకు పూర్తిగా దూరంగా ఉంటానని, బయట వచ్చే విమర్శలు లేదా ప్రశంసలను చదవడం వల్ల మానసిక ప్రశాంతత దెబ్బతింటుందని పేర్కొంది. ప్రస్తుతం భారత మహిళల జట్టు 2026 టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగా ఇంగ్లండ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతోంది.




## గెలిపించలేని సెంచరీ కంటే.. జట్టును గెలిపించే 80 పరుగులే నాకు ఎక్కువ

- **జట్టు గెలుపు ముందు వ్యక్తిగత రికార్డులు దిగదుడుపేనన్న వైభవ్ సూర్యవంశీ**
- **చిన్నప్పటి నుంచి తన తండ్రి నేర్పిన క్రమశిక్షణే దీనికి కారణమని వెల్లడి**
- **గెలిపించలేని సెంచరీ కన్నా, గెలిపించే 80 పరుగులే విలువైనవని వ్యాఖ్య**
- **అండర్-19 ప్రపంచకప్ గెలిచిన మరుసటి రోజే ప్రాక్టీస్ ప్రారంభించానని వెల్లడి**
- **ఐపీఎల్ ట్రోఫీ గెలిస్తే సపోర్ట్ స్టాఫ్, అభిమానులకు అంకితమిస్తానని ప్రకటన**

**డిడి9 వార్త:**

రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో పాటు పరిణతితో కూడిన మాటలతోనూ ఆకట్టుకుంటున్నాడు. వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టు విజయానికే తాను అధిక ప్రాధాన్యత ఇస్తానని, ఈ స్ఫూర్తి తనకు తన తండ్రి నుంచి వచ్చిందని స్పష్టం చేశాడు. జియో హాట్‌స్టార్‌తో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. "చిన్నప్పటి నుంచి మా నాన్న ఒకే మాట చెప్పేవారు. నువ్వు సెంచరీ, డబుల్ సెంచరీ, ట్రిపుల్ సెంచరీ చేసినా.. ఆ పరుగుల వల్ల జట్టు గెలవకపోతే అవి వ్యర్థం. అవి నీ వ్యక్తిగత రికార్డులకు పనికొస్తాయి తప్ప జట్టుకు ఎలాంటి ప్రయోజనం ఉండదని చెప్పేవారు. అందుకే, గెలిపించలేని సెంచరీ కంటే, జట్టును గెలిపించే 80 పరుగులే నాకు ఎక్కువ విలువైనవి" అని వైభవ్ వివరించాడు. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై మూడు పరుగుల తేడాతో సెంచరీ చేజారినప్పటికీ, తన దృక్పథం మారలేదని తెలిపాడు.

2026 అండర్19 ప్రపంచకప్ గెలిచిన మరుసటి రోజే ప్రాక్టీస్‌కు హాజరవడం వెనుక ఉన్న క్రమశిక్షణ గురించి వివరిస్తూ.. ఇదంతా తన తండ్రి చలవేనని చెప్పాడు. "ఒక్క రోజు ప్రాక్టీస్ చేయకపోయినా నా జీవితం నెమ్మదించినట్లు అనిపిస్తుంది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే ఐపీఎల్ రాబోతోంది. వన్డే ఫార్మాట్ నుంచి టీ20 ఫార్మాట్‌కు మారాల్సి ఉన్నందున, నా గేమ్‌పై దృష్టి పెట్టడానికి వెంటనే ప్రాక్టీస్ అవసరమని భావించాను" అని తెలిపాడు.




జట్టు టోర్నీలో ఎంత ముందుకు వెళితే.. తనకు కూడా సెంచరీలు, రికార్డులు సృష్టించే అవకాశాలు అన్ని ఎక్కువగా వస్తాయని వైభవ్ అభిప్రాయపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ సపోర్ట్ స్టాఫ్ పాత్రను కొనియాడాడు. ఒకవేళ తాము ట్రోఫీ గెలిస్తే, ఆ విజయాన్ని తమ కోచ్‌లు, ఫిజియోలు, ట్రైనర్లతో పాటు ఆర్ఆర్ అభిమానులకు అంకితమిస్తానని ప్రకటించాడు.

ఈ ఐపీఎల్ సీజన్‌లో వైభవ్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. 15 ఇన్నింగ్స్‌లలో 242.86 స్ట్రైక్ రేట్‌తో విధ్వంసకర బ్యాటింగ్ చేస్తూ 680 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో 65 సిక్సర్లు బాదిన వైభవ్, ఒక ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక సిక్సర్లు, 200కు పైగా స్ట్రైక్ రేట్‌తో 600కు పైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.

DD9 వార్త
తెలుగు దినపత్రిక
DD9 Vaartha
శనివారం
30-05-2026
హైదరాబాద్

# మహిళల పవర్‌ను చూపించబోతున్న దీపికా పదుకొణె..



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె, క్రేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కింగ్' సినిమాతో ప్రేక్షకుల మందుకు రాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, దీపికా పదుకొణెకు సంబంధించిన ఓ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకురాలు జోయా అఖ్తర్ కాంబినేషన్‌లో ఒక బలమైన సామాజిక కథాంశంతో రాబోతున్న సినిమాలో దీపికా లీడ్ రోల్‌లో నటించనున్నట్లు సమాచారం. ఈ సినిమా కథ విషయానికొస్తే.. పురుషాధిక్యత, పాత ఆలోచనలు ఉన్న ఒక సమాజంలో పుట్టిన ఒక మహిళ.. తనపై ఉన్న ఆంక్షలను, అణచివేతను ఎదిరించి ఎలా ఒక పెద్ద బిజినెస్ సామ్రాజ్యాన్ని నిర్మించింది అనేదే ఈ మూవీ మెయిన్ పాయింట్ అని టాక్. ఆడవాళ్ల ఆశలను అణచివేసే సమాజంలో, ఎంతో ధైర్యంతో ఆమె సాధించిన విజయం, ఆ తర్వాత ఎంతోమంది మహిళలకు ఆమె ఎలా ఆదర్శంగా నిలిచింది అనే విషయాలను ఈ సినిమాలో ఎంతో స్ఫూర్తిదాయకంగా చూపించబోతున్నారట.

జోయా అఖ్తర్ చెప్పిన ఈ కథ దీపికా మనస్సుకు బాగా నచ్చిందని, అందులోని ఎమోషన్స్‌కు ఆమె వెంటనే కనెక్ట్ అయిపోయిందని నటించేందుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇక ఇందులో భారతీయ సినీ దిగ్గజం, సీనియర్ నటి రేఖ కూడా ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు టాక్. ఈ పాత్ర కథానాయిక ప్రయాణంలో చాలా ముఖ్యమైనదిగా ఉంటుందని సమాచారం. దీపికా పదుకొణె, రేఖ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ కలిసి వెండితెరపై ఒక మ్యాజిక్ క్రియేట్ చేయబోతున్నాయని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయట. ఇది కేవలం గ్లామర్ కోసమో లేదా కమర్షియల్ హంగుల కోసమో తీసే ప్రాజెక్ట్ కాదని, సమాజంలో మహిళలు ఎదుర్కొనే లింగ వివక్ష, కుటుంబాల నుండి వచ్చే ఒత్తిడి వంటి వాస్తవ పరిస్థితులను

# నేను కూడా మనిషినే దయచేసి నన్ను బూతులు తిట్టకండి.



సోషల్ మీడియా సెన్సేషన్ పూనమ్ పాండే ఎన్నో చిత్రాల్లో నటించి విపరీతమైన క్రేజ్ రాబట్టుకుంది. మరీ ముఖ్యంగా సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడుతూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటుంది. తాజాగా, పూనమ్ పాండే పెట్టిన ఓ పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. నిత్యం సంచలన పోస్టులతో విమర్శలు పాలవుతున్నప్పటికీ తన తీరు మార్చుకోని పూనమ్.. గత కొద్ది కాలంగా తనపై వస్తున్న ట్రోలింగ్‌ను తట్టుకోలేకపోతున్నానని లైవ్ వీడియోలో కన్నీరు పెట్టుకుంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేస్తూ.. ఇండస్ట్రీకి వచ్చి 14 ఏళ్లు దాటినా తగిన గుర్తింపు కోసం.. సినిమా అవకాశాల కోసం తాను ఎంతో కష్టపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. తన వెనుక ఉన్న కథ ఏంటో తెలియకుండానే ట్రోలింగ్ చేస్తున్నారని ఆ మాటలను తాను తట్టుకోలేకపోతున్నానని ఎమోషనల్ అయింది. "నేను మానసికంగా కాస్త బాధలో ఉన్నాను. అందుకే అందరికీ ఒక చిన్న రిక్వెస్ట్ చేద్దామని లైవ్‌లోకి వచ్చాను.

నేను ఇంతకంటే ఎక్కువ మాటలను భరించలేకపోతున్నాను. నేను కూడా ఒక మనిషినే. 14 ఏళ్ల క్రితమే ఇండస్ట్రీకి పని వెతుక్కుంటూ వచ్చాను. ఈ రోజుకి కూడా పని కోసమే చూస్తున్నాను. నన్ను జనాలు గుర్తించడం కోసం థియేటర్ ఆర్ట్స్ కూడా చేస్తున్నాను" అని ఎమోషనల్ అయింది. అంతేకాకుండా తనను తాను నిరూపించుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. తన గతాన్ని పూర్తిగా తెలుసుకోకుండా.. తనను జడ్జ్ చేయొద్దని కోరింది. కనీసం బూతులు తిట్టడం అయినా ఆపాలని కన్నీరు పెట్టుకుంది. తాను ఎప్పుడూ ఎవరినీ తిట్టలేదని.. కాబట్టి తనను కూడా అలా అనొద్దని రిక్వెస్ట్ చేసింది. దయచేసి నన్ను అర్థం చేసుకోవాలంటూ వీడియోను ముగించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా..ఈ విషయం నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు సపోర్ట్‌గా నిలుస్తుంటే.. మరికొందరు మాత్రం చచ్చిపోతున్నట్లు ప్రాంక్ చేసావ్ ఇప్పుడు.. ఏం నాటకాలు ఆడుతున్నావంటూ

# 'పెద్ది' ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ ఫిక్స్.. వేడుక ఎక్కడంటే?

రామ్‌చరణ్ (Ram Charan) అభిమానులకు 'పెద్ది' టీమ్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ వివరాలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. జూన్ 1న సాయంత్రం (Peddi Pre Release Event Date) ముందస్తు విడుదల వేడుక నిర్వహించనున్నట్టు తెలిపింది. విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియం ఈ ఈవెంట్‌కు వేదిక కానుంది.

'పెద్ది'కి సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో ఇదే తొలి, భారీ ఈవెంట్. జూన్ 4న సినిమా రిలీజ్ కానుంది. జూన్ 3న ప్రీమియర్స్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. తెలంగాణలోనూ స్పెషల్ షోలు ప్రదర్శించే అవకాశాలున్నాయి. ఇక, మిగిలింది జూన్ 2 మాత్రమే. తెలంగాణలో ఆ తేదీన.. ఈవెంట్‌కు బదులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్టు సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబట్టి.. టీమ్ ఇప్పటికే భోపాల్, బెంగళూరు, దిల్లీలో ప్రమోషన్స్ చేసిన సంగతి తెలిసిందే.








# డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మనసు దోచిన లవ్ స్టోరీ..


ఇండస్ట్రీకి అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన యంగ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ పై సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ప్రతి చిత్రాన్ని ఆయన సోదరుడు, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా. అయితే ఫస్ట్ టైం ఈ సెన్సేషనల్ బ్రదర్స్ ఒక యంగ్ టీమ్‌తో కొత్త సినిమా ప్రొడ్యూస్ చేస్తుండటం ఇప్పుడు ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తుంది. సందీప్ లాంటి డైరెక్టర్ సమర్పిస్తున్న చిత్రం కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకీ ఆ సినిమా పేరు ఏంటో తెలుసా "రోమాంచకం". ఈ చిత్రంలో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తుండగా, సందీప్ రెడ్డి వంగా ఈ మూవీని సమర్పిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు.

ఈ రోజు "రోమాంచకం" సినిమా టైటిల్ పోస్టర్ రిలీజ్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన పోస్ట్‌లో ఈ సినిమా గురించి పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. 'ఈ సినిమా కథ వింటున్నంతసేపూ నేను హాయిగా నవ్వుకుంటూనే ఉన్నాను. ఫస్ట్ టైం నేను ఒక సినిమాను సమర్పిస్తున్నాను. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్ నుంచి ఒక వినూత్నమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ ఎంటర్‌టైన్‌మెంట్ వెనుక ఒక బలమైన ఎమోషనల్ టచ్ కూడా ఉంది. ఎంతోమంది యంగ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్న "రోమాంచకం" సినిమా ఒక ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా రూపొందుతోంది. ఈ సరికొత్త కథకు సుమంత్ ప్రభాస్, అనంతిక జంట మరింత ఫ్రెష్‌నెస్ తీసుకొస్తున్నారు'' అని ఆయన తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ వెల్లడించనున్నారు.

# కథ విని నేనే షాక్ అయ్యా..



రాకింగ్ స్టార్ యష్ హీరోగా వస్తున్న 'టాక్సిక్' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ నటిస్తోంది. పీరియడ్ గ్యాంగ్‌స్టర్ చిత్రంగా తెరకెక్కగా.. ఇందులో vనయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా వరుసగా కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై నిర్మించారు. షూటింగ్ పూర్తిచేసుకుని జూన్ 4న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ జోరు పెంచిన మూవీ టీమ్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు విశేషాలు పంచుకుంటున్నారు. తాజాగా, ఓ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా కియారా షూటింగ్ సమయంలో పడ్డ కష్టాల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. ఈ సినిమాను మొదట ఇంగ్లీష్, కన్నడ భాషల్లో నేరుగా షూట్ చేశారని ఆ తర్వాత మిగిలిన భాషల్లోకి డబ్ చేసి పాన్‌ఇండియా లెవెల్లో రిలీజ్ చేస్తున్నారని తెలిపారు. అయితే, తనకు కన్నడ భాష అస్సలు రాకపోవడం వల్ల షూటింగ్ చేయడం చాలా కష్టంగా మారిందని కియారా అన్నారు. ప్రతి సీన్ షూటింగ్‌కు ముందు డైలాగులను బట్టీ పడుతూ, వాటిని సరిగ్గా పలకడం కోసం రాత్రింబగళ్లు ప్రాక్టీస్ చేయాల్సి వచ్చేదని అయినప్పటికీ తాను కష్టంగా కాకుండా ఎంతో ఇష్టంగా షూట్ పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ భాషా సమస్యను తన కెరీర్‌లోనే అతిపెద్ద ఛాలెంజ్‌గా ఆమె భావిస్తున్నట్లు తెలిపారు. భాష రాకపోయినా ఎక్కడా నటనలో తప్పులు లేకుండా, స్క్రీన్ మీద చాలా సహజంగా కనిపించడం కోసం తను ఎంతో కష్టపడినట్లు కియారా వివరించారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ గతంలో 'మూతోన్' లాంటి సినిమాల్లో చాలా సీరియస్ పాత్రలను చూపించారు.




# ముంబైలో బాలయ్య మాస్ గర్జన!

'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. బాలయ్య కెరీర్‌లో 111వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ముంబయి నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ భారీ కమర్షియల్ చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు. కాగా చిత్ర యూనిట్ త్వరలోనే ముంబైలో ఒక లాంగ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేసింది. దీనికోసం ఈ వారంలోనే బాలకృష్ణ ముంబయిలో అడుగు పెట్టనున్నారు. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన టాకీ సీన్లతో పాటు, హైవోల్టేజ్ పోరాట యాక్షన్ సీక్వెన్స్ కూడా తెరకెక్కించనున్నారు. ఇక ఈ సినిమాలో బాలయ్య పవర్‌ఫుల్ రోల్ కనిపించబోతున్నట్టుగా తెలుస్తోంది. ఆయన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్నట్టుగా సమాచారం. ఈ సినిమాలో మంచు మనోజ్ బాలకృష్ణను ఢీకొట్టే పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నాడు. వీరిద్దరి మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలవనున్నాయి. దీనికి తోడు మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, గోపీచంద్ మలినేని ఎలివేషన్స్ తోడైతే ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పక్కా అని చెప్పొచ్చు. మరోవైపు.. ఈ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో పాటు.. బాలయ్య తన తదుపరి చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో లైన్‌లో పెట్టారు. వచ్చే నెలలో ఈ సినిమా గ్రాండ్‌గా లాంచ్ కానుంది. అన్నట్టు జూన్ 10న బాలయ్య బర్త్ డే గిఫ్ట్‌గా ఎన్బీకె111 టీజర్ వచ్చే ఛాన్స్ ఉంది.

# బాక్సాఫీస్ వద్ద హీట్ పెరగనుందా.. 'విశ్వనాథ్ అండ్ సన్స్'కి గట్టి పోటీ

సూర్య ప్రస్తుతం 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలో నటిస్తున్నారు. మమతా బైజు ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనుండగా, వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. సూర్యదేవర నాగ వంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 14న విడుదల చేయనున్నట్లు మూవీ టీమ్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. అయితే విడుదల తేదీ ప్రకటించినప్పటి నుంచి ఈ సినిమా బాక్సాఫీస్ ప్రయాణంపై ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కారణం ఏమిటంటే.. ఈ సినిమా విడుదలయ్యే వారంలో పెద్ద క్రేజ్ ఉన్న సినిమాలు లేకపోయినా ఆ తర్వాతి వారంలో మాత్రం భారీ చిత్రాలు థియేటర్లలోకి రానున్నాయి.

దీంతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రానికి బ్లాక్‌బస్టర్ టాక్ వస్తే తప్ప రెండో వారంలో థియేటర్లు నిలబెట్టుకోవడం కష్టమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సాధారణ టాక్ వచ్చినా రెండో వారానికి థియేటర్ల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణంగా దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న 'ఐ యామ్ గేమ్', అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ఖలీఫా' చిత్రాలు ఆగస్టు 20న విడుదలకి రెడీ అయ్యాయి.

ఇక టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్న 'ది ప్యారడైజ్' సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500081. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 501510.